# హలో మాల - చలో ఢిల్లీ

- **కదలిరండి తరలిపోదాం**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ అక్టోబర్ 30 ప్రతినిధి**

రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేద్దాం నవంబర్ 26 న పోస్టర్ ఆవిష్కరించిన ఎస్ సి. ఎస్టి.చైర్మన్ బక్కి వెంకటయ్య జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశానుసారం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 వ తారీకు నా తెలంగాణ ప్రాంతం నుండి మన దుబ్బాక నియోజకవర్గం నుండి అత్యధికంగా తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది రాజ్యాంగ పరిరక్షణ కోసం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మహానాడు పొలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు దుబ్బాక అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కాల్వ లింగం ఆస స్వామి ఆస రాజశేఖర్ .తునికి సురేష్ . ప్రభాకర్ అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు




## మానవతా దృక్పథం చాటుకున్న కిరణ్ గౌడ్

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ దిక్కు లేని వారికి దేవుడే దిక్కంటారు. కానీ ఇక్కడ మాత్రం దేవుడిలా అనాథకు మాజీ ఎంపిటిసి కిరణ్ గౌడ్ అండగా నిలిచి మానవతా దృక్పథం చాటుకున్నారు.మండల కేంద్రానికి 6 సంవత్సరాల క్రితం భార్యాభర్తలు ఒక కుమారుడు బతుకుదెరువు కోసం పొట్ట కుటికోసం వచ్చి బిక్షాటన బిచ్చమెత్తుకుంటూ జీవనం సాగించే వారు ఇటీవల ఆ కుటుంబంలో తల్లి మృతి చెందింది కుమారుడు తండ్రి ఉన్నారు. తండ్రికి మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో బాలుడు అనాథగా మారాడు. విషయం తెలియడంతో మాజీ ఎంపిటిసి కిరణ్ గౌడ్ బాబు ను చూసి మనసు చలించి చదువుకునే వయసులో బిచ్చమెత్తుకోవడం గ్రహించి ఎలాగైనా సరే ఈ పిల్లవాడిని చదువుపించాలని అనుకున్నాడు.బాబు ను గురువారం రోజు తన సొంత కారులో తీసుకు వెళ్ళి , వేసుకోవడానికి బట్టలు ఇప్పించి కొండపాక మండలం లోని ఆనంద నిలయం లో బాలుడిని చేర్పించారు. బాబుకి, నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాననీ హామీ ఇచ్చారు. ఎప్పుడు ఏలాంటి అవసరం వచ్చినా బాబుకి అండగా ఉంటానని వారు తెలిపారు. వారి వెంట రమేష్ తదితరులు ఉన్నారు.



## స్నేహితురాలికి అండగా నిలిచిన స్నేహితులు

**చేర్యాల, అక్టోబర్ 30 (సిద్దిపేట పవర్)**


చేర్యాల మండలం పాత దొమ్మాట గ్రామానికి చెందిన గీత భర్త కొద్ది రోజుల క్రితం చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న వారి పదవ తరగతి స్నేహితులు వారి కుటుంబాన్ని పరామర్శించి 20,000 రూపాయలు గీత కి అందించారు..ఈ సందర్భంగా గీత కుటుంబ సభ్యులు వారికి ధన్యవాదాలు తెలిపారు..




## నూతన వధువులను ఆశీర్వదించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి


**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ అక్టోబర్ 30 ప్రతినిధి**

సిద్దిపేట శివమ్స్ గార్డెన్ దుబ్బాక మండలం గంభీర్ పూర్ మైపాల్ రెడ్డి కూతురి వివాహా మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తాజా మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించిన మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ చిత్రపటానికి పూల మాల వేసి నివాలర్పించిన మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూమని అన్నారు. హరీష్ రావు కుటుంబ సభ్యులను పర్మాశించారు. వారితో పాటుగా బీ ఆర్ యస్ నాయకులు పనుగట్ల వంశీ గౌడ్ తదితరులు ఉన్నారు.





## శ్రీగిరి వేంకటేశ్వరుడికి ముగ్గురు పీఠాధిపతులతో మహా కుంభాభిషేకం

- **నేడు శ్రీనివాసనగర్ వేంకటేశ్వర ఆలయం**
- **పున:ప్రారంభం ఆలయానికి పలువురు పీఠాధిపతులు రాక**

**సికింద్రాబాద్, అక్టోబర్ 30 ( సిద్దిపేట పవర్ ) :**

సికింద్రాబాద్ లోని శ్రీనివాసనగర్ శ్రీగిరి శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం నేడు పున:ప్రారంభం కానుంది. దాదాపు ₹16 కోట్లతో మూడు ఏళ్ల పాటు చేసిన రెనోవేషన్ పనులు ముగిశాయి. నేడు శుక్రవారం గుడిలో శ్రీవేంకటేశ్వర స్వామి వార్లకు కంచి కామకోటి శంకరా చార్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి లతో పాటు, పుష్పగిరి, శ్రీమద్ అష్టాక్షరి పీఠాధిపతులతో అష్ట బంధన మహా కుంభాభిషేకం నిర్వహించి, ఆలయాన్ని ప్రారంభిస్తారు. ఈ ఉత్సవానికి వేలాది మంది భక్తులు రానున్నారు.

**ఆలయ చరిత్ర:**

1966 లో పోస్టల్ టెలిఫోన్(పీ అండ్ టీ) ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీనివాసనగర్ పేరున కాలనీని ప్రారంభించారు. కాలనీ పేరున ఒక ఆలయాన్ని నిర్మించాలని అప్పుడు కాలనీ వాసులు తీర్మాణించారు. ఈ నేపద్యంలో 1968 సంవత్సరంలో ఎన్నల బలరామ్ అనే భక్తుడు ఇచ్చిన దాదాపు వెయ్యి గజాలకు పైగా స్థలంలో అప్పటి కంచి పీఠాధిపతి చంద్రశేఖరస్వామి చేతుల మీదుగా వెంకన్న ఆలయం ప్రతిష్టంచబడింది. అప్పుడు శ్రీవేంకటేశ్వర విగ్రహాన్ని జూలూరి సురేశ్ డొనెట్ చేయగా, పద్మావతి అమ్మవారి విగ్రహాన్ని గంగిశెట్టి నారాయణ రావు ఇచ్చినట్లు ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ కె.వెంకటరమణ తెలిపారు.

**కొత్త ఆలయంలో విశిష్టతలు:**

శ్రీప్రసన్న వేంకటేశ్వర ఆలయం జీర్ణ స్థాయికి చేరిందన్న ఇంజనీరింగ్ అధికారుల సూచన మేరకు గత మూడేండ్ల క్రితం పురాతన ఆలయ స్థానంలో కొత్త ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. విశాలమైన స్థలంలో ఆగమశాస్త్ర ప్రకారంగా నిర్మించిన కొత్త ఆలయం ఎంతో శోభయామనంగా ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది భక్తులు ఇచ్చిన విరాళాలు, ఆలయ పాలక వర్గం సమిష్టి కృషితో ఆలయం సకాలంలో నిర్మాణపనులు పూర్తి చేసుకుందని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. కాంచీపురం కృష్ణశిలలతో గుడిని రాతి కట్టడంగా మలిచినట్లు కమిటీ ఛైర్మన్ బసవరాజు శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ వేణుగోపాలరావు తెలిపారు. ఆలయ ప్రాంగణాన్ని ఎనిమిది ఆలయాల సమాహారంగా తీర్చిదిద్దారు. ప్రధానమైన పద్మావతి, గోదా సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి సుదర్శన నారసింహా స్వామి,శ్రీఆంజనేయస్వామి ఆలయాలతో పాటు కొత్తగా కుభేర జ్ఞాన దక్షిణామూర్తి, సీతారామ చంద్రస్వామి ఆలయం, పత్ని సమేత నవగ్రహాలను నిర్మించినట్లు తెలిపారు. కాంచీపురం నుంచి తీసుకు వచ్చిన వెయ్యి టన్నుల కృష్ణ శిలతో ఆలయాన్ని పూర్తి స్థాయి రాతి కట్టడంగా మలిచిన విధం ఎంతో అందంగా కనిపిస్తుంది. ప్రధాన గోపురం దాదాపు 33 అడుగుల మేర నిర్మించారు. అలాగే భూపాల పల్లి అడవిలో లభ్యమైన అరుదైన నారవేప వృక్షంతో 55 అడుగుల ధ్వజస్థంభాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయం. మహాబలిపురంలో రూపొందించిన దేవతా మూర్తుల విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో ఇక్కడకు తీసుకువచ్చారు. ఇది మొత్తం రూ.25 కోట్ల ప్రాజెక్ట్ అని, ఇప్పటి వరకు దాదాపు 16 కోట్లతో ఆలయ రెనోవేషన్ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. మరో రెండు, మూడేళ్ళలో రూ.9కోట్లతో ఆలయ ఆవరణలోని కళ్యాణ మండపం ఏయిర్ కండిషన్ లాంటి సౌకర్యాలతో రెనోవేషన్ పనులు, ప్రధాన రహదారి నుంచి ఆలయానికి బ్రిడ్జి లేదా ప్రత్యేక రోడ్డును వేస్తామన్నారు. అలాగే మెయిన్ గేట్ వద్ద భారీ రాజగోపురం నిర్మించనున్నట్లు ఆలయ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థమై ఆలయంలో లిఫ్టు,వాటర్ ప్యూరిఫైడ్, వీల్ చైర్ ర్యాంపు, ఆలయంపైన సోలార్ ఎనర్జీ సిస్టమ్ ఏర్పాటు చేసినట్లు ఈవో కొడకండ్ల రాజేశ్ కుమార్ తెలిపారు.

**ఆలయంలో కంచికామకోటి పీఠాధిపతి అనుగ్రహ భాషణం:**

శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వర స్థామి ఆలయాన్ని గురువారం సాయంత్రం కంచికామకోటి పీఠాధిపతి శంకరాచార్య శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి సందర్శించారు. ఈసందర్భంగా ఆలయ ఈవో కే.రాజేశ్ కుమార్, ఆలయ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్ వేణుగోపాలరావు లతో కలసి నూతన ఆలయాన్ని పరిశీలించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచానాలు చేశారు.



## జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

- **బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయం ఖాయమని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ దాచారం కనకయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయమని అన్నారు. జూబ్లీహి ల్స్ నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థికి బ్రహ్మరథం పడుతున్నారని ఎవ్వరి నోట విన్న గులాబీ ముచ్చటనే వినిపిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసిన కుట్రలు, కుతంత్రాలు పన్నిన బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపును అడ్డుకోలేరన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం విఫలమైందని చెందిందన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు చాలా తెలివిమంతులని ఎవరికి ఓటు వేయాలో వారికి తెలుసు అని అన్నారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు జూబ్లీహిల్స్ ప్రజలు ఓటర్లు ఉప ఎన్నికల ద్వారా తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో మాజీ సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రవేశ పెట్టిన పథకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.

## గొప్ప నాయకుడిని అందించిన సత్యనారాయణ రావు

- **మహిళా బి.ఆర్.ఎస్ నాయకురాలు పచ్చిమడ్ల మానస**

**చేర్యాల, అక్టోబర్ 30 (సిద్దిపేట పవర్)**

సిద్దిపేట శాసన సభ్యులు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ ఇటీవల స్వర్గస్తులు అయిన విషయం తెలిసిందే.. ఈరోజు చేర్యాల మహిళా బి.ఆర్.ఎస్ నాయకురాలు పచ్చిమడ్ల మానస కోకాపేట లోని వారి నివాసానికి వెళ్ళి హరీష్ రావు ను పరామర్శించి సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా మానస మాట్లాడుతూ రాష్ట్రానికి హరీష్ రావు లాంటి గొప్ప నాయకుడిని అందించిన సత్యనారాయణ మన మధ్య లేకపోవడం బాధాకరమని తెలిపారు..



## నవంబర్ 4న ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ సిటీ కాన్ఫరెన్స్

- **గోడ పత్రిక ఆవిష్కరణ**

**సికింద్రాబాద్, అక్టోబర్ 30 ( సిద్దిపేట పవర్ ) :**

రాబోయే నవంబర్ 4న జరగనున్న ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ సిటీ కాన్ఫరెన్స్‌కు సంబంధించిన గోడ పత్రికను గురువారం సికింద్రాబాద్ పీజీ కళాశాలలో విడుదల చేశారు. సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ చెర్క బాలు మాట్లాడుతూ, నగరంలోని అన్ని ప్రాంతాల నుండి విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారని తెలిపారు.ఈ మహాసభల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, అలాగే హైదరాబాద్‌లో పెరుగుతున్న డ్రగ్స్ సమస్యపై కఠిన చర్యలు తీసుకునేలా తీర్మానాలు చేయనున్నట్లు చెప్పారు.భాగ్యనగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కాన్ఫరెన్స్ నిర్వహించబడుతోందని చెర్క బాలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్డీ మహానగర కన్వీనర్ పాండురంగ్, బేగంపేట్ టౌన్ సెక్రటరీ పవన్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



